మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 31 మార్చి 2025 పేజీలు 8

# ఉగాది శుభాలను అష్ట ఐశ్వర్యాలను ప్రసాదించాలి

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది మనందరికి శుభాలను అష్ట ఐశ్వర్యాలను ప్రసాదించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఆదివారం మహబూబ్ నగర్ పట్టణం లోని శిల్పారామం లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పంచాంగ శ్రవణము కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాంగ శ్రవణ కర్త శ్రావణ్ కుమార్ పంచాంగ శ్రవణము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు ప్రజలంతా శ్రీ విశ్వావసు నామ సంవత్సరం లో సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరికి వారి ఆశలు ఆకాంక్షలు నెరవేరాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ లో ఏ వేడుకలు అయినా, ఏ పండుగలు అయినా, పర్వదినాలు అయినా భక్తి శ్రద్ధలతో సోదరభావంతో కలిసి మెలిసి ఘనంగా నిర్వహించుకోవాలని, శ్రీ విశ్వావసు నామ ఉగాది అందరికీ విజయాలను, కీర్తిని అందించాలని, అలాగే పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు వ్రాసిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాలని ఆయన ఆకాంక్షించారు. పంచాంగ శ్రవణము కార్యక్రమాన్ని పంచాంగ కర్త శ్రావణ్ కుమార్ అద్భుతంగా నిర్వహించారని ఆయన అభినందించారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలు అందించిన 12 మంది ప్రముఖులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఉగాది పచ్చడిని అతిథులతో కలిసి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా ల్యాప్ టాప్ లు అందజేసిన

**- ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**





**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండలం లోని నెల్లికొండి గ్రామానికి చెందిన గజ్జి సురేష్ కుమార్తె మౌనిక అనే విద్యార్థిని హైదరాబాద్ లోని వివిఎన్ఆర్ కాలేజీలో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతూ తనకు పై చదువుల నిమిత్తం ల్యాప్ టాప్ అవసరం ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ గారిని కోరడంతో ఎంఎల్ఏ స్పందించి, ఆదివారం ఆయన నివాస గృహంలో స్థానిక నాయకుల సమక్షంలో అ విద్యార్థినికి ల్యాప్ టాప్ ను అందజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచిగా చదువుకుని మీ ఇంటికి, మీ ఊరికి మంచి పేరు తీసుకురావలని కోరారు. అనంతరం హైదరాబాద్ లోని మల్లారెడ్డి కాలేజీ లో బిటెక్ 3 థర్డ్ ఇయర్ చదువుతున్న కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన రొట్టె రంగారెడ్డి కుమారుడు నర్సింహారెడ్డి చదువుల అవసరాల నిమిత్తం ల్యాప్ టాప్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ కు తల్లిదండ్రులు విద్యార్థులు ధన్యవాదాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి నెల్లికొండి మాజీ సర్పంచ్ వెంకటేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ కుమార్ రెడ్డి ముచ్చింతల గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఈద్ ఉల్ ఫితర్ పండుగ శుభాకాంక్షలు

**- ఆధ్యాత్మిక ఆరాధనతో అనుబంధం మరింత బలపడుతుంది**
**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ మాసం ముగిసిన శుభవేళ ముస్లిం సోదరులకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,ఈద్ ఉల్ ఫితర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రమైన రంజాన్ పండగ (ఈద్-ఉల్-ఫీతర్)ను జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం రంజాన్ పండగ సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... రంజాన్ పండగ సందర్భంగా జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముస్లిములు అందరు రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రమైన మాసంగా పరిగణిస్తారు రంజాన్ మాస పవిత్రతతో ప్రతి వ్యక్తి మానసిక పరివర్తన చెంది ప్రేమమూర్తిగా మార్పు చెందుతారని, ఈ మాసంలో ఆధ్యాత్మిక ఆరాధనతో అనుబంధం మరింత బలపడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు .సర్వ మానవాళి సమానత్వాన్ని చాటుతూ, దాతృత్వాన్ని అలవరచే రంజాన్ పండుగ వేళ ఇస్లాంను గౌరవించే ప్రతి ఒక్కరి కుటుంబంలో ఆనందం వెల్లి విరియాలని అన్నారు.రంజాన్ పండగ పర్వదినోత్సవాన్ని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి నెలవంక కనిపించిన వెంటనే పండగను జరుపుకొంటారన్నారు. కఠిన నియమాలతో కూడిన నెల రోజులపాటు ఉపవాసంతో ఉండే ఉపవాస దీక్ష యొక్క మహత్యాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు, ముస్లిం సోదరులకు కలెక్టర్ రంజాన్ పండగ శు భాకాంక్షలు తెలిపారు.

# పండుగలను సోదరా భావంతో నిర్వహించుకోవాలి

**- ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి**



**కోయిలకొండ మెజన్యూస్ :** పండుగలను సోదర భావంతో నిర్వహించుకోవాలని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కోవిల్ కొండలో గల పెద్ద మసీదులో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పర్ణిక రెడ్డితోపాటు పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పవిత్ర రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులంతా సంతోషంగా జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి రవీందర్ ముదిరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై విద్యాసాగర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెరికివీడు సత్యపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నేతలు పిట్ల శేఖర్, ఎం రామస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు గౌస్, మాజీ ఎంపిటిసి బండి యాదవ్ కుమార్, వేముల జగన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు వేముల విక్రం తేజ్ గౌడ్, అఖిల్, రామస్వామి, బండి రాజు, మనోజ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కురుమూర్తి స్వామి ఆశీస్సులతో... రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

**- దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామిని వేడుకున్నట్లు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు.ఆదివారం విశ్వ వసు నామ ఉగాది పండుగను పురస్కరించుకొని శ్రీ కురుమూర్తి దేవస్థానం ఆధ్వర్యంలో వేద పండితులు పంచాంగ శ్రవణం కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు పాల్గొన్నారు.వేద పండితులచే పంచాంగ శ్రవణాన్ని విన్నారు.తెలుగు నూతన సంవత్సరంలో రాశుల వారిగా జాతక ఫలాలను వేద పండితులు వివరించారు.అంతకుముందు కొండ దిగువన దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి లు స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్, ముక్కెర వంశీయులు రాజా రాంభూపాల్ లకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆశీస్సులతో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వానికి కురుమన్న స్వామి దీవెనలు ఉండాలని కోరారు.ఉగాది పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవతను దర్శించుకున్న మాజీమంత్రి





**గోపాలపేట మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ సమీపం లో ఉన్న జరిపోతుల మైసమ్మ దేవతను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు గోపాలపేట మండల కేంద్రంలోని ఎర్రగట్టు తాండాకు చెందిన బి ఆర్ఎస్ నాయకులు మన్యం నాయక్ జర్రిపోతుల మైసమ్మ దేవతకు పూజలు చేయడంతో ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పాల్గొన్నారు ఆయన వెంట బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు నాయకులు తిరుపతి యాదవ్ శేఖర్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు కాశీనాథ్ గాజుల శీను తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం అర్చకుడికి సన్మానం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయ అర్చకుడు ఆగమ రంగాచార్యులకు హైదరాబాదులో నీ రవీంద్ర భారతి లో సన్మానించారు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని అర్చకులకు సన్మానించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించిందని అందులో భాగంగా ఆదివారం నాడు రామాలయం అర్చకుడికి శాలువా కప్పి సన్మానించినట్లు అర్చకుడు తెలిపారు.

## అమరచింతలో ఎద్దుల బండి గిరిక పోటీలు



**అమరచింత, మేజర్ న్యూస్:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం అమరచింత మున్సిపాలిటీలో రైతులు ఎద్దుల బండి గిరిక లాగుట పోటీలను నిర్వహించారు. పట్టణంలోని రైతులు రాజేష్, కొంకనివాని పల్లె వెంకటన్న, తిరుపతన్న, వెంకటేష్ ల ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. ఎద్దుల బండి గిరికలాగుట పోటీలలో రైతులు పాల్గొని ఎద్దులతో బండి గిరికను లాగుతూ పరిగెత్తించారు. ఈ పోటీలలో పట్టణంలోని శ్రీ కృష్ణ నగర్ కు చెందిన గొల్ల రామకృష్ణ మొదటి బహుమతి ని గెలిచారు. మొదటి బహుమతి ప్రదాత బిజెపి సీనియర్ నాయకులు మేర్వరాజు 12 వేల రూపాయలను నగదును విజేతకు అందించారు. అలాగే రెండోవ బహుమతిని సాధించిన విజేతకు తాటికొండ రమేష్ పదివేల 16 రూపాయలను నగదు బహుమతిని అందించారు. మూడో విజేతకు హర్ష వెంకటేష్ ఎనిమిది వేల రూపాయలను నగదును అందించారు. అలాగే నాలుగో బహుమతిని విజేత రాజారెడ్డికి బిజెపి నాయకులు క్యామ భాస్కర్ ఐదువేల రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎర్ర సత్యనారాయణ, విజయ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కృష్ణ నాయక్, శంకర్ లింగం, ప్రవీణ్, బొగ్గు రమేష్, రాజశేఖర్, బిందె భీమరాజు, గుండప్ప రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పోటీలు

**అమరచింత, మేజర్ న్యూస్:** ఉగాది, రంజాన్ పండగలను పురస్కరించుకొని అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో నేడు (సోమవారం) మండల స్థాయి ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని శ్రీకృష్ణ నగరంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని రైతులందరూ ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా నిర్వాహకులు జింక రవి, రఘు, శ్రీను, కృష్ణారెడ్డి లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

## రాజు నాయక్ తండాలో చలివేంద్రం ఏర్పాటు



**కోయిలకొండమేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉమ్మడి కేశవాపూర్ గ్రామపంచాయతీలో గల రాజు నాయక్ తండ గ్రామపంచాయతీ గేటు మీద ఆదివారం గ్రామ గిరిజన నేతలు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని బాటసారుల దాహార్తి తీర్చేందుకు తాండవాసులు చలివేంద్రం ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని పలువురు తండా గిరిజన నేతలను ప్రశంసిస్తున్నారు. వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచిదన్నారు. సమాజ సేవ చేయడానికి గిరిజనులు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. సొంత ఖర్చులతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని గిరిజన నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ నాయక్, ప్రకాష్ నాయక్, రాము నాయక్, తుల్జా నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకుడు రాజు నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జంగమోనిపల్లి గ్రామంలో కబడ్డీ పోటిలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఉగాది పర్వదినా సందర్భంగా, తెలకపల్లి మండల పరిధిలోని జంగమోనిపల్లి గ్రామంలో కబడ్డీ పోటిలు ఆదివారం గ్రామ యువత అద్వర్యం లో నిర్వహించటం జరిగింది. పోటిలో వివిధ గ్రామాల జట్లు పాల్గోనటం జరిగింది ఇట్టి పోటిలో మొదటి బహుమతి నగధు 5000/-జినుకుంట, రెండవ బహుమతి 2500/- జంగమోనిపల్లి కింగ్స్ కి రావటము జరిగింధి. ఇందుకు తమ వంతుగా అర్ధిక సహాయం గా జంగమోని పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొట్టే బలరాం యాదవ్ .,కడారి బాలు,కొట్టే తిరుపతి యాదవ్ (ఏ అర్ ఎస్ కే.),కొట్టే మల్లేష్ యాదవ్ ,జాలం మల్లేష్ యాదవ్,కొట్టే తిరుపతి యాదవ్ (పెద్దోళ్ల),కొట్టే రాజు యాదవ్ , తమ వంతుగా సహాయం చేసారు.ఇట్టి పోటీలో భారీగా యువత పాల్గొని విజయవంతం చేయటం జరిగింది.

## ఎన్నంపల్లి గ్రామంలో పంచాంగ శ్రవణం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** యంనోనిపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఉగాది పండుగ సందర్భంగా పంచాంగ శ్రవణ కర్త లింగపల్లి పూజారి నాగరాజు అయ్యా చే చెప్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నరహరి ముదిరాజ్, కావలి సచిన్ ముదిరాజ్ ,మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాస్ గ్రామస్తులు కాశినాత్ రెడ్డి,బోయ నర్సిములు, గురు కృష్ణయ్య, బాలప్ప, రాములు,కూర్మయ్య,నాగేష్,అమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ గ్రామం నూతన బజరంగ్దళ్ కమిటీ



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ గ్రామ నూతన బజరంగ్దళ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. హిందూ ధర్మం కోసం యువత ముందుండి పని చేయాలని సూచిస్తూ ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి కన్నా శివకుమార్ గారు బజరంగ్దళ్ జిల్లా అధ్యక్షులు జె శ్రావణ్ కుమార్ మాట్లాడటం జరిగింది నారాయణపేట నగర అధ్యక్షుడు నీరటి వెంకటేష్ గోరక్షక్ చక్రి రవివర్మ వీరి ఆధ్వర్యంలో నూతనంగా ధన్వాడ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నగర సంయోజక్ గా అరుణ్ కుమార్ సాహసమేజక్ అజయ్ కుమార్ విద్యార్థి ప్రముఖ్ రాకేష్ . వంశీకృష్ణ గోరక్షత్రముగా రాఘవేంద్ర. ప్రవీణ్ సప్తహిక్ మిలన్ శశిధర్ బలోపాసం ప్రముఖ్ గా సాయి గణేష్, సురక్ష ప్రముఖ్ గా వివేకానంద ను నియమించడం జరిగింది.

## రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఉగాది కార్యక్రమాలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలం లోని వివిధ గ్రామాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఉగాది పండగ సందర్భంగా పచ్చడి పంపిణి కార్యక్రమం జరిగింది ఇట్టి కార్యక్రమం లో హిందూ వాహిని జిల్లా సంయోజక్ జుట్ల సుదర్శన్ గౌడ్ ఖండ కార్యవహ్ రవి కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ కనకరాయ స్వామి జాతర మహోత్సవం ఉత్సవాలలో పాల్గొన్న : డా. చిట్టెం పర్ణిక రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక నారాయణపేట నియోజక వర్గ శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కనకరాయ స్వామి జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా స్వామి వారికి అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి,తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె బాల్ రెడ్డి,పి ఏ సి ఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప , శ్రీ కృష్ణ యాదవ సంఘం సభ్యులు,నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిర్మలాపూర్ లో తోఫా కానుక - చించొడ్ అభిమన్యు రెడ్డి.



**తీర్మాలపూర్ మేజర్ న్యూస్ :** తీర్మాలపూర్ గ్రామంలో రంజాన్ తోఫా చిరు కానుక అందజేసిన బిఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.తన సొంత ఖర్చులతో పంపిణీ చేయడం జరిగింది.కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామ ముస్లిం సోదర సోదరిమణులు.పవిత్ర రంజాన్ పండుగ ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఆయన తెలిపారు.రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులందరూ శాంతి సౌభాగ్యాలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.

# పెండింగ్ బిల్లుల సాధనకై మాజీ సర్పంచ్‌ల పోస్టుకార్డు ఉద్యమం

**★స్థానిక నేతలతో కలిసి ఉద్యమాన్ని ప్రారంభించిన సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.ఎన్.రెడ్డి**



కడ్తాల్, మేజర్‌న్యూస్: తెలంగాణ వ్యాప్తంగా గత ఐదేండ్లలో గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేశంలోనే తెలంగాణ పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన సర్పంచ్‌లు తమకు రావాల్సిన బకాయి బిల్లుల కొరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమాలు సాగించాల్సిన దుర్భరస్థితి నెలకొన్నట్లు కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో సర్పంచులు చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా 16 నెలలుగా తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని ఆయన విమర్శించారు. మాజీ సర్పంచ్‌లకు ప్రభుత్వం నుండి రావాల్సిన పెండింగ్ బిల్లుల సాధనకు రాష్ట్ర స్థాయిలో పోస్టు కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు కడ్తాల్ మండల కేంద్రంలో స్థానిక నాయకులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులతో కలిసి ఆయన ముఖ్యమంత్రికి పెండింగ్ బిల్లులు చెల్లించాలని పోస్టు కార్డులు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయంగా తమకు రావాల్సిన బిల్లుల కొరకు అనేక నిరసనలు, ఉద్యమాలు చేసినా ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, తమ గోడును పట్టించుకోవడం లేదని ద్వజమెత్తారు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ అప్పటి సర్పంచ్‌లు, ప్రస్తుత మాజీ సర్పంచుల పెండింగు బిల్లులు చెల్లించాలని శాంతియుతంగా పోస్టుకార్డు ఉద్యమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. శాంతి యుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను ప్రభుత్వం పోలీసు వారిచే అణిచివేయడం తగదన్నారు. అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వం సర్పంచుల పెండింగు బిల్లులు ఎందుకు విడుదల చేయడంలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్య వైఖరి వీడి మాజీ సర్పంచుల పెండింగు బిల్లులు వెంటనే విడుదల చేయలని లక్ష్మినర్సింహ్మారెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా, మక్తమాధారం మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచన సాయిలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు తులసిరామ్ నాయక్, నక్కపోతు యాదయ్య, భాగ్యమ్మ జంగయ్య, లోక్యా నాయక్, హరిచంద్ నాయక్ మాజీ ఎంపిటిసిలు మంజులా చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచులు రామకృష్ణ, వినోద్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు జోగు వీరయ్య, మంగలపల్లి నర్సింహ్మ, గోపాల్ గౌడ్,గురిగళ్ల రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 7న జర్నలిస్టుల క్రికెట్ పోటీలు

## క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి : ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్) విధి నిర్వహణలో ఎప్పుడూ బిజీగా ఉండే జర్నలిస్టులు సరదాగా ఆటగాళ్ల అవతారమెత్తాడం
అభినందించదగ్గ విషయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 7 న శివరాంపల్లిలోని విజయ ఆనంద్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు సంబంధించిన లోగోను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సమాజ సేవలో నిరంతరం తీవ్ర ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు క్రీడా పోటీలు నిర్వహించుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు.పని ఒత్తిడి నుంచి కాస్త ఉపశమనం పొందేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.జర్నలిస్టులుప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పోటీల్లో పాల్గొనాలని సూచించారు.జర్నలిస్టులు సమాజానికి రెండు కళ్లులాంటివారన్నారు.వారు బాగుంటే సమాజం మరింతగా బాగుటుందని ఆయన ఆకాంక్షించారు.ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాయామం లేక చాలామంది పనుల్లో బిజీ అవుతున్నారని,
శారీరక శ్రమ కోసం తప్పనిసరిగా ఆటలు ఆడాలని చెప్పారు. జర్నలిస్టులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.నిత్యం జర్నలిస్టులు తమ ఉద్యోగ బాధ్యతల్లో నిమగ్నమై ఉన్న వారికి ఈ క్రీడా పోటీలు ఉత్సాహాన్ని,ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రికెట్ పోటీలు పూర్తి స్థాయిలో విజయవంతం కావాలని కోరారు.క్రికెట్ పోటీలో పాల్గొనే జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ



తరహా క్రికెట్ పోటీల వల్ల జర్నలిస్టులు అందరూ ఒకే వేదికపై కలుసుకోవడానికి అవకాశం కలుగుతుందని,ఐక్యతకు దోహదం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చు అంజయ్య గుప్తా అప్పారెడ్డిగూడెం భీమయ్య మేకల దామోదర్ రెడ్డి ఎ.పి.చారి బాలసుబ్రహ్మణ్యం మెక్కొండ ప్రేమ్ రాజ్ వర్కాల చందు బుడిగెళ్ళ బాబురావు కొరని మహేష్ శివ చరణ్ గద్దె యాదగిరి శ్రీకాంత్ అనిల్ సందీప్ కపూర్ ప్రశాంత్ రెడ్డి పవన్ భారతి గౌస్ గోంగూర శ్రీనివాస్ పెండెం రవీందర్ వినోద్ కోట సాయి సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, : రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రైతు సేవ సహకార సంఘంలో డీసీసీబీ చైర్మన్,టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య ఆధ్వర్యంలో 52వ మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రంగారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రైతు సేవ సహకార సంఘాలు ఎంతగానో కృషి చేస్తున్నాయని అన్నారు.వ్యవసాయరంగంలో రైతులకు అవసరమయ్యే యంత్రాలను సహకార సంఘాలు రైతులకు సబ్సిడీలో అందజేస్తుందని అన్నారు. సహకార సంఘంలో రుణాలు, గోల్డ్ లోన్ తీసుకున్నవారు సకాలంలో చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, చాపల యాదగిరి, కొండ్రు స్వప్న శ్రీనివాస్, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, భార్గవి, సత్యనారాయణ రెడ్డి, నర్సింగ్ రావు, సంఘం సెక్రటరీ వై. రాందాస్, కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, నాయకులు కోశికె ఐలయ్య, కందాల బలదేవరెడ్డి, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, ఎలిమినేటి నరసింహారెడ్డి, రైతులు, సహకార బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధులకు ఉగాది శుభాకాంక్షలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఉగాది పండుగను పురస్కరించు కొని ప్రజాప్రతినిధులు పండుగ శుభాకాంక్షలు తెలువుతున్నారు. ఆదివారం రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ని, మల్కాజిగిరి కంటెస్టెంట్ ఎంపీ సభ్యురాలు సునీత మహేందర్ రెడ్డిని గడ్డి అన్నారం ఏఎంసి డైరెక్టర్ పన్యాల జయపాల్ రెడ్డి కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



ఉగాది పర్వదినాన పురస్కరించుకుని కేపిహెచ్బి డివిజన్ 3 వ ఫేస్ లోని బ్రహ్మంగారి దేవాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ రావు లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. కార్యక్రమంలో నాయకులు పాతూరు గోపి, రాజేష్ రాయి తదితరులు పాల్గొన్నారు..



ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ వాసవి యువజన సేవా సంఘు ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమం లో భాగంగా యూసుఫ్ గూడ బీజేపీ నాయకులు డి.లక్ష్మణ్ రెడ్డి ని సన్మానించి, పంచాంగం అందజేసిన సంఘం ప్రతినిధులు వుట్టా రామకృష్ణ, సూర్యారావు, ఎస్.శ్రీనివాస్ రావు, పి.శ్రీనివాస్ రావు, చందు, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఉన్న భూములను టీజీఐఐసీకి అప్పగింత

**కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి**

కందుకూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ఫార్మాసిటీకోసం రైతుల నుండి సేకరించిన 14 వేల ఎకరాలలో భూములలో పారదర్శకంగా ఉన్న భూములను తెలంగాణ పారిశ్రామిక మౌళిక సదుపాయాల కల్పనా సంస్థకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పోలీసు,రెవెన్యూ అధికారుల సమావేశంలో మాట్లాడుతూ...ఫార్మాసిటీ కోసం రైతుల నుండి సేకరించిన భూములు రైతులకు పూర్తి స్థాయి పరిహారం చెల్లించిన భూములను టీజీఐఐసీకి అప్పగించడంతో పాటు, ఆయా భూములలో కంచె(పెన్సింగ్)ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దీని ప్రభుత్వం పరిశ్రమలు స్థాపించడానికి వచ్చే పారిశ్రామిక వేత్తలకు భూములు కేటాయించడం సులభతరం అవుతుందని, పరిశ్రమల స్థాపన ప్రక్రియ వేగవంతం కానుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, ఏసీపీలు, తాహసీల్దార్‌లు, నయాబ్ తహసీల్దార్‌లు, ఆర్‌ఐలు, అధికారులు పాల్గొన్నారు.

# రూ. 9లక్షల 8500లు పలికిన కడ్తాల్ తై బజార్ వేలం

**★వేలంలో తై బజార్‌ను దక్కించుకున్న గురిగల్ల రాంచంద్రయ్యను సత్కరించిన అధికారులు**

కడ్తాల్, మేజర్‌న్యూస్ : కడ్తాల్ గ్రామపంచాయతి కార్యాలయంలో శుక్రవారం తైబజార్ వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వేడుకగా తెలుగు సంవత్సరాది ఉగాది

**లింగాల, మేజర్ న్యూస్:** శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ రీతిలో ఘనంగా ఆదివారం జరుపుకున్నారు. మండల కేంద్రమైన లింగాలలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంను అందంగా అలంకరించారు. భక్తులు ఆయా దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. రామాలయంలో అర్చకులు రామాచార్యులు, సుదర్శనాచార్యులు భక్తులకు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కూడా తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు ఏషామోని కోదండరాములు మృతి చెందడంతో ఆ కుటుంబానికి 2000 రూపాయలు అందజేశారు అదేవిధంగా వడ్డే పసుపుల వల్లెమ్మ అనారోగ్యంతో మృతి చెందిన తో ఆ కుటుంబాన్ని పరామర్శించి మానవతా దృక్పథంతో 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో పానుగంటి ఓంకార్ ఎండి గౌస్ ఏషామోని శేఖర్ బింగి సహదేవుడు తోళ్ల రవి గొల్ల మదిలేటి ఏషముని శీను నందిమల్ల యాదయ్య మాసయ్య హనుమంతు వెంకటయ్య తదితరులున్నారు.

## అడ్డాకులలో పంచాంగ శ్రవణం




అడ్డాకుల,మేజర్ న్యూస్ : అడ్డాకుల మండలంలో ఆదివారం విశ్వావసు నామ సంవత్సరం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డాకుల మండల కేంద్రంలోని శివాంజనేయ దేవాలయంలో పూజారి రాజేష్ పంచాంగ శ్రవణం నిర్వహించారు. రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ విశ్వావసు నామ ఉగాది గ్రామస్తులకు శుభాలను తీసుకురావాలని ఆకాంక్షిస్తూ రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు.... వి మహేశ్వర్ రెడ్డి.....



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని కల్వాల్ గ్రామంలో అంబలి కేంద్రం ప్రారంభోత్సవం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి. గ్రామ ప్రజల దహాన్ని తీర్చేందుకు ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని మరియు రహదారిలో వెళ్లే వాళ్లకు అంబలి కేంద్రం తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. వి మహేశ్వర్ రెడ్డి గారి అమ్మ నాన్నలు అయినటువంటి కీర్తిశేషులు. వడ్డేమాన్ ప్రతాప్ రెడ్డి. భాగ్యమ్మ గారి జ్ఞాపకార్థంతో నేడు ఉగాది పండుగ శుభాకాంక్షలుతో భాగంగా.కాల్వల గ్రామంలో. అంబలి కేంద్రంలిప్రారంభించిన. నర్వ మండల, బి ఆర్ ఎస్,పార్టీ మండల అధ్యక్షులు, వి మహేశ్వర్ రెడ్డి. వారి కుటుంబ. సభ్యులు కూడా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో. భాగంగా కల్వల గ్రామం పెద్దలు, ఎం వెంకట్ రెడ్డి,.ముష్టి నర్సింహులు. ఏర్పుల అంజప్ప.గోపీ రాము గౌడ్ ఈడిగి.రవి. %దీ=ా%.పార్టీ కుటుంబ సభ్యులు అందరు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ప్రమాద బీమా పరిహారం అందజేసిన

### - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి




**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** గత సంవత్సరం విధులు నిర్వహిస్తూ విద్యుత్ షాక్ తో మరణించిన అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన మూడు గల రవి కుటుంబ సభ్యులకు ఆదివారం దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి దేవరకద్రలో విద్యుత్ శాఖ నుంచి మంజూరైన రూ.5 లక్షల విలువచేసే ప్రమాద బీమా చెక్కును అందజేశారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పరిహారం అందజేయడంలో సాయం చేసిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి విజయ మోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, మదనా పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి. శేఖర్ రెడ్డి, అడ్డాకుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునగాల హనుమంతు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శరత్ కుమార్ రెడ్డి, అడ్డాకుల గ్రామ అధ్యక్షుడు రాములు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తమ కళ్ళ ముందు కొత్తభావినీ కబ్జా చేస్తున్న ప్రశ్నించకపోవడానికి గల కారణం ఏమిటి

### - వివిధ ప్రజా సంఘాల - అఖిలపక్ష నాయకులు



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా రాజుల కాలం నాటి సంస్థానాధీశులకు చెందిన కొత్త బావి సంరక్షించాల్సిన బాధ్యత అందరిది. అన్య క్రాంతంనికి గురైన ఇ బావిని తమ ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టితో పూర్చడం జరిగింది. ఇట్టి విషయంపై గత జనవరి నుండి అనేక కార్యక్రమాల రూపంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కలెక్టర్ ఆదేశాలను కూడా లెక్కచేయకుండా రాజకీయ నాయకులు అండ దండాలతో చరిత్ర ఆత్మకమైన కట్టడాలను కూల్చి కబ్జా చేసుకుంటున్నారు. ప్రజా సంఘాలు చేసిన ఉద్యమాల ద్వారా కలెక్టర్ కొత్తబాయి పూడిక తీయాలని ఆదేశాలు జారీ చేసిన ఒక్క పూట మట్టి తీసి మద్యాంతరంగా నిలిపివేయడానికి గల కారణమేమిటని వారి అధికారులను ప్రశ్నించారు. సంస్థానా దిశల కాలంనాటి కట్టడాలను బావులను పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారన్నారు. తక్షణమే రాజుల కాలం నాటి చరిత్రాత్మకమైన కట్టడాలను కబ్జాదారుల నుండి రక్షించాలని అన్నారు లేనిపక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారన్నారు. స్థానిక ఎమ్మెల్యే గద్వాల నియోజకవర్గంలో తమ కళ్ళ ముందు కొత్తభావినీ కబ్జా చేస్తున్న ప్రశ్నించకపోవడానికి గల కారణం ఏమిటని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఫోరం మోహన్ రావు. తెలంగాణ ప్రజాఫ్రాంట్ నాయకులు ప్రభాకర్‌జి బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువపల్లయ్యజి టి ఎన్ ఎస్ ఎఫ్ - రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్ బహుజన రాజ్యసమితి జిల్లా అధ్యక్షులు వాల్మీకి, కృష్ణ సామాజిక ఉద్యమకారులు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# చేతిరాళ్ల పోటీలను ప్రారంభించిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ బాసు హనుమంతు నాయుడు





**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం రాయపురం గ్రామంలో ఉగాది పండుగ పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేతిరాళ్ళ పోటీలు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై,రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించారు. అనంతరం, బాసు హనుమంతు నాయుడు ను గ్రామస్థులు శాలువా కప్పి,ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ మరియు గ్రామ ప్రజలందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ యువకులు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలన్నారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని చేతిరాళ్ల పోటీలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. పోటీలలో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాస నీతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయి

### - ఎఫ్ ఏ జిల్లా అధ్యక్షులు చెన్నప్ప



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని అభంగాపూర్ గ్రామంలో కీర్తిశేషులు బుజ్జి కాడి భీమన్న బుజ్జు కాడి కనకప్ప గారి జ్ఞాపకార్థం ఆదివారం రోజు వారి కుటుంబ సభ్యులైన శ్రీకాంత్ వెంకటేష్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ క్రీడల్ని ప్రారంభించడానికి ఎఫ్ఏ జిల్లా అధ్యక్షులు చెన్నప్ప ముఖ్యఅతిథిగా వచ్చి క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు నేటి యువతకు మానసిక ఉల్లాసాన్నితో పాటు శారీరిక దృత్వాన్ని పెంచుతాయని. క్రీడలు ఉద్యోగ అవకాశాలను కూడా కల్పిస్తాయని అన్నారు. కాబట్టి నేటి యువకులు క్రీడలు నేర్చుకొని శారీరక దృఢత్వాన్ని తో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగుపరచుకోవాలని అన్నారు. ఈ క్రీడలను నిర్వహిస్తున్న శ్రీకాంత్ వెంకటేష్ లను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో గెలుపోటములు పూర్తిగా తీసుకోవాలని క్రీడాకారులను సూచించారు కార్యక్రమంలో మొత్తం 6 జట్లు పాల్గొనడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్ (ఆర్మీ)ఎం శ్రీను (ఆర్మీ) క్రీడాకారులు గ్రామ యువకులు క్రీడలను నిక్షించడానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన ప్రజా టీ స్టాల్ ప్రారంభించిన

### జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా కొండపల్లి గ్రామానికి చెందిన ప్రొప్రైటర్ లోకేష్ నూతన ప్రజా స్టాల్ ను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య. యువజన కాంగ్రెస్ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సరిత చేతులమీదుగా రిబ్బన్ కటింగ్ చేశారు. అనంతరం సరిత మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిలో రాణించి భవిష్యత్ తరాల యువతరానికి మార్గదర్శకంగా నిలవాలని విద్యతోపాటు వ్యాపార రంగంలో కూడా యువతరం రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు,ఎంపిటీసిలు ఆయా మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పాలెం శ్రీ శ్రీ శ్రీ అలర్మేల్ మంగా సమేత వేంకటేశ్వర స్వామి వారికి బంగారు మంగళసూత్రం వెండి పాత్ర ముడుపు అందజేత



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మేల్ మంగ సమేత వేంకటేశ్వర స్వామి అనుబంధ గల శివాలయమునకు. బంగారు మంగళసూత్రం, వేంకటేశ్వర స్వామి వారికి తీర్థపు పాత్ర వుద్దరిని ఆదివారం నాడు పాలెం గ్రామానికి చెందిన భక్తులు కీ"శే" వడ్ల అనంతచారి జ్ఞాపకార్థం భార్య వడ్ల శ్రీదేవి. కొడుకులు వి. హేమాద్రి శ్రీకర్ వి. వేదాద్రి శ్రీపాద గారు. ముడుపుగా బంగారు మంగళసూత్రం. వెండి పాత్ర వుద్దరిని.మెట్టెలు. అర్చకులు కొరవి జయంత్ రికార్డు అసిస్టెంట్ శ్రీరామ్ బాబయ్య లకు ఆలయంలో అందచేశారు. సుమారు వాటి విలువ 68,000 వేల రూపాయాలు ఉన్నట్లు తెలిపారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. వారి కుటుంబానికి,స్వామి అమ్మ వార్ల కృపా కటాక్షాలు ఎల్ల వేళలా ఉండాలి అని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జయంత్ కుమార్,చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## మూడవ వార్డులో ఘనంగా ఇఫ్తార్ విందు వేడుకలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** స్థానిక శాంతినగర్ మూడో వార్డు వీధిలో అవార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఇఫ్తార్ విందు వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిలాల్ మజీద్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ ఇఫ్తార్ విందు వేడుకల్లో మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అవార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య గత 15 సంవత్సరాల నుండి ఈ ఇఫ్తార్ విందు విడుకలతో పాటు మతాల కతీతంగా అన్ని పండుగలు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అంతేకాక అధికారంలో లేకున్నా అవార్డు అభివృద్ధి కోసం నిరంతరం స్థానిక మున్సిపల్ కమిషనర్ తో పాటు రాజకీయ నాయకులను సైతం కలిసి సమస్యలను వివరించి పరిష్కరించేందుకు కృషి చేయాలని వినతి పత్రాలు అందజేస్తున్నట్లు వారు తెలిపారు. రాబోయే రోజులలో వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య తెలిపారు. ఈ ఇఫ్తార్ విందు వేడుకలలో మైనార్టీ సోదరులు బషీర్, ఇస్తాక్, అలీమ్, ఎండి నజీర్ ,జాఫర్ , నజీర్, అమిరుద్దీన్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు





**చారకొండ, మేజర్ న్యూస్ :** విశ్వావసు నామ సంవత్సరం నూతన ఉగాది పర్వదిన వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు భక్తి శ్రద్ధలతో ఉగాది వేడుకలు జరుపుకొన్నారు. మహిళలు తెల్లవారు జామునే ఇళ్లను శుభ్రం చేశారు. నూతన వస్త్రాలు దరించి ఇళ్ల గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టారు. మహిళలు భక్తి శ్రద్ధలతో ఇళ్లల్లోని పూజ గదుల్లో తయారు చేసిన పిండి వంటలు పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండి వంటలు ఆరగించి షడ్రెచులతో చేసిన పచ్చడిని తాగారు. అదేవిధంగా మండలంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళలో సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయ, చారకొండలోని దుర్గమాత ఆలయం, జూపల్లిలో ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకులు పంచాంగ శ్రావణం చదివి వినిపించారు.

## పూలే విగ్రహా ఆవిష్కరణకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, లలితమ్మ దంపతులకు ఆహ్వానం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఏప్రిల్ 9న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని నూతనంగా ఏర్పాటు చేసిన పూలే విగ్రహా ఆవిష్కరణకు హాజరు కావాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, లలితమ్మ దంపతులను విగ్రహా ఆవిష్కరణ కమిటి నాయకులు పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ళ బాల్ రాజు గౌడ్, దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు మంగి విజయ్, రాజేందర్ గౌడ్ లు ఆహ్వానించినట్లు తెలిపారు. పూలే విగ్రహా కమిటి నాయకులు ఆదివారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి స్వగృహానికి వెళ్ళి లలితమ్మను శాలువాతో సన్మానించి కుటుంబ సమేత హాజరు కావాలని కోరినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సమయం ఇచ్చిన అనుకోకుండా ముఖ్య కార్యక్రమాల్లో పాల్గొనేందుకు హైదారాబాద్ కు బయలుదేరి వెళ్ళడంతో లలితమ్మకు ఆహ్వానం అందజేసినట్లు పేర్కొన్నారు. వారి వెంట విగ్రహా ఆవిష్కరణ కమిటి సభ్యులు ఇగరంబంద శ్రీనివాసులు, భగవంత్ గౌడ్, శంకర్ గౌడ్, శివ, శ్రీనివాసులు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ పోతురాజు స్వామి జాతర





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ పోతురాజు స్వామి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఉదయం గ్రామ ప్రజలందరూ కలిసి జల్ది బిందె కార్యక్రమం ,మధ్యాహ్నం స్వామివారికి నైవేద్యం సమర్పించి ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు.సాయంత్రం రెట్టపట్ల కార్యక్రమం తో పాటు భోజన వసతి నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి నారాయణపేట శాసనసభ్యురాలు డా"చిట్టెం పర్ణిక రెడ్డి , బిష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా "రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనడంతో వారికి గ్రామ ప్రజలందరూ స్వాగతం పలుకుతూ ,జాతర మహోత్సవంలో పాల్గొన్నందుకు ఆనందంతో శాలువాతో సన్మానించి గౌరవించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు అందరు పాల్గొని విజయవంతం చేశారు.

# మన పండుగలు సంస్కృతిని కాపాడుకోవాలి


### - పాలమూరు ఉగాది ఉత్సవాల్లో వక్తలు














**పాలమూరు మేజర్ న్యూస్:** మనుషుల మధ్య, బంధం,అనుబంధం, ప్రేమ ఆప్యాయతలు పెంచగలిగే సంస్కృతి సాంప్రదాయాలు భారతీయ పండుగల్లోనే ఉన్నాయని మన పండుగలు సంస్కృతి, సాంప్రదాయాలను, ఆహారపు అలవాట్లను పరిరక్షించుకోవాలని పలువురు వక్తలు అన్నారు. కల కల కోసం కాదు కళా ప్రజల కోసం అనే లక్ష్యంతో ఆయా సందర్భాలను పురస్కరించుకొని ఇలాంటి ఉత్సవాలు నిర్వహించి, కవులు కళాకారుల్లో ని సృజనాత్మకతను వెలికి తీసేందుకు చేసే ఇలాంటి కార్యక్రమాలు మరింత ఉన్నతంగా నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. సుద్దాల హనుమంతు సంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో నిర్వహించిన పాలమూరు ఉగాది ఉత్సవాల్లో సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, సుద్దాల హనుమంతు సంస్కృతిక వేదిక అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది బేక్కం జనార్ధన్, గౌరవ అధ్యక్షులు సుశ్రుత ప్రజా వైద్యశాల డాక్టర్ ఏ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి కురుమూర్తి మాట్లాడారు. తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ పాల్గొని కార్యక్రమాన్ని నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా సాయి కమల కూచిపూడి సంస్థ కమల, మౌనిక నాట్య అకాడమీ, పట్టణ మహిళలు, దూమ్ డాన్స్ అకాడమీ, వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు, కళాకారులు డి రాములు, కిరణ్, ఉన్నాడా అంజన్న బృందం ప్రదర్శించిన ఆటపాట సంస్కృతి కార్యక్రమాలు అందర్నీ అలరింప చేశాయి. కార్యక్రమంలో సుద్దాల హనుమంతు సాంస్కృతిక వేదిక ప్రతినిధులు ఎం కురుమయ్య, ప్రమోద్ కుమార్, లక్ష్మీ నరసింహ, వెంకటస్వామి, డాక్టర్ ప్రేమ్ కుమార్, జగపతిరావు, సీనియర్ కవులు, పట్టణ ప్రజలు విద్యార్థులు, యువత ,డాక్టర్లు , ఉపాధ్యాయులు న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం కళా రంగంలో విశేష సేవలు అందించిన పలువురికి జ్ఞాపికలు అందించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నవారికి పార్టిసిపేట్ సర్టిఫికెట్లు అందజేశారు.

## పెద్దగూడెం గ్రామంలో ఉగాది సంబరాలు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలోని పెద్దగూడెం గ్రామంలోని ఉగాది పండగ సందర్భంగా కోదండ రామస్వామి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం పంచాంగ శ్రవణం పటించారు పంచాంగ కర్త రమణయ్య విశ్వవసు నామ సంవత్సరంలో జరగబోయే పరిస్థితులను ప్రజలకు వివరించారు. దాంతోపాటు రాశి చక్రాల గురించి ప్రజలకు వివరించారు. ఏ రాశి చక్రం వారికి ఏం జరగబోతుందో క్లుప్తంగా వివరించడం జరిగింది. గ్రామస్తులు శ్రద్ధగా పంచాంగ శ్రవణము ఆలకించారు. పురుషులు కోలాటంతో , మహిళలు భజనలతో అలరించారు. ఆనందోత్సాహాలతో ఉగాది సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నాగపురి కొండయ్య, కొండన్న యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాణిక్యం, శేఖర్ రెడ్డి, రొయ్యల రమేష్, రాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కీసర రామాలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ...

### ● భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహణ

కీసర,మేజర్ న్యూస్(మార్చి,30):కీసర శ్రీ సీతారామాలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఆలయ చైర్మన్ నాయకపు వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో కీసర మండల సింగిల్ విండో చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్తా ముఖ్య అతిథులుగా పాల్గొని పంచాంగాన్ని ఆవిష్కరించారు.

★పంచాంగ శ్రవణం -భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకం....

ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు వెంపటి ప్రభాకర్ శర్మ,అర్చకుడు కౌశిక్ శర్మలు భక్తులకు పంచాంగ శ్రవణం వినిపించారు. గ్రహగతుల ప్రభావం, పండుగలు, వ్రతాలు, శుభ ముహూర్తాలు, దేవాలయ విశేషాలు వంటి విషయాలను వివరించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పంచాంగ శ్రవణాన్ని ఆలకిస్తూ సత్కృతార్థులయ్యారు.

★భక్తుల విశేష సమాగమం- ఆధ్యాత్మికతకు నిలయం....

ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పంచాంగ ఆవిష్కరణను



వీక్షించి, పుణ్యఫలాన్ని పొందారు. కీసర శ్రీ సీతారామాలయంలో జరిగిన ఈ పంచాంగ ఆవిష్కరణ, భక్తుల హృదయాల్లో ఆధ్యాత్మికతను పెంపొందించే ఘట్టంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో కీసర మండల పిఏసీఎస్ వైస్ చైర్మన్ పన్నాల బుచ్చి రెడ్డి, పన్నాల సుధాకర్ రెడ్డి, శ్రవణ్ కుమార్ గుప్తా,మదూరి రవీంద ర్,నూకలగూడెం భూపాల్ రెడ్డి,మచాని జంగయ్య యాదవ్,రమేష్ గౌడ్,రమేష్, ఆనమైన జంగయ్య ముదిరాజ్, జూపల్లి రవి,జూపల్లి సుధాకర్, చినింగని బాల్ రాజు, శీలం మల్లేష్, పేపర్ రమేష్, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విశ్వావసు నామ సంవత్సరం అన్ని పంటలకు అనుకూలం

### ● జూన్ 8న మృగ శివకార్తీ ● మే 14న సరస్వతి నదికి పుష్కరాలు ● సెప్టెంబర్ 25, మార్చి 26 ఏడాదిలో చంద్రగ్రహణం ● పంచాంగ శ్రావణి వినిపించిన పురోహితుడు గురాచారీ

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 30):

తెలుగు వారి తొలి పండుగ ఉగాది. ఈ రోజు ఏ పని తలపెట్టిన అంత శుభం కలుగుతుందని జనం విశ్వాసం. భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించడం , పంచాగ శ్రవణి చేయడం ఆనవాయితీగా వస్తుంది. విశ్వావసు సంవత్సరం అన్ని పంటలకు అనుకూలంగా ఉందని ... మే 14 సరస్వతి నదికి పుష్కరాలు ప్రారంభం అవుతాయని ...జూన్ 8న మృగ శిరకార్తీ ఉంటుందని ...సెప్టెంబర్ - 7- 25సంవత్సరం, మార్చి 3- 26 సంవత్సరంలో చంద్రగ్రహణాలు ఉంటాయని ... 14-6-25 నుండి 07-07 25 వరకు , 26-11-25 నుండి 17-02-26 వరకు మోడాలు ఉంటాయని ...రాజకీయం అల్లకల్లోలంగా ఉందని అదివారం ఉగాధి పర్వదినం సందర్భంగా మండలంలోని పెద్దేముల్, గాజీపూర్, మంబాపూర్, ఇందూరు, అడ్కిచెర్ల, కందనెల్లి, తట్టెపల్లితో పాటు పలు గ్రామాలల్లో పురోహితులు గ్రామాల్లోని దేవాలయాల వద్ద మంచి , చెడు, ఆర్థిక ప్రయోజనాలు ,కలిగె నష్టాలు, పంటలు,



పెద్దేముల్‌లో ఉగాది పంచాంగ శ్రావణిని వినిపిస్తున్న పురోహితులు గుడాచారీ పంతులు

వ్యాపారాలు, పరిశ్రమలు, వృద్ధిరేటు, విధ్య, వైధ్యంలాంటివి ముందే పంచాగం ద్వార ప్రజలకు, రైతులకు ఉగాధి పంచాంగ శ్రవణి వినిపించి తెలియచేస్తారు. ఈ ఏడాది రెండు తూముల కాలం , మూడు తుముల వాయువు , ఐదు వీసముల పంట ఉంటుందన్నారు.ముఖ్యంగా రైతులు ఈ పండుగ ఆధారంగానే రైతు పనులు ప్రారంభిస్తారన్నారు.అందరు ఆనందంగా ఏడాదంత ఉండాలని కోరుకుంటు ఉగాది శుభకాంక్షలు తెలియచేసుకుంటున్నారు.మండల కేంద్రంలోని వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద కుల , మత బేదం లేకుండా ప్రతి ఒక్కరు ఉగాది పంచాంగా శ్రవణిలో పాల్గోన్నారు.

# ఘనంగా ఉగాది సంబరాలు

### ● పంచాంగ శ్రవణం వినిపించిన పండితులు



చేవెళ్లలో పంచాంగం వినిపిస్తున్న పండితులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 30) ః ఉగాది పండుగను పురస్కరించుకుని ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో, కేసారం గ్రామంలో పండితులు వామానాచార్యులు, మల్కాపూర్‌లో శ్రీపాద్ పంతులు, రామన్నగూడలో మోహన్‌రావు పంతులు తదితర గ్రామాల్లో పండింతులు పంచాంగం వినిపించారు. పంచాంగాన్ని వినేందుకు దేవాలయానికి భక్తులు చేరుకుని పూజారులు చెప్పిన పంచాంగాన్ని తిలకించారు. శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలో అన్ని శుభాలే జరుగుతాయని, పంటలు బాగా పండుతాయని, రైతులకు ఎంతో సంతోషాన్ని అందిస్తుందని పెద్దలకు వివరించారు. సకాలంలో వర్షాలు కురుస్తాయని, స్వస్తి శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలో అంత మంచి జరుగుతుందన్నారు. పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు ఈ ఏడాది అన్ని విజయాలే వరించాలని శ్రీవిశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. మన తెలుగు జాతి సాంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్దులు కావాలని పూజారులు తెలిపారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మాజీసర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, గ్రామస్తులు కృష్ణారెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్, జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, బురాన్ విఠలయ్య, రామన్నగూడ గ్రామస్తులు ప్రభాకర్, దయాకర్ తదితరులు ఉన్నారు.

# గ్రూప్-1లో రాష్ట్ర స్థాయిలో 100వ ర్యాంకు సాధించిన కె.వర్షిత...

వికారాబాద్ :

యాదాద్రి జిల్లా నారాయణపుర్ మండల వ్యవసాయ అధికారి కె. వర్షిత ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 100వ ర్యాంకు (మల్టీ జోన్-2 లో 40వ ర్యాంకు) సాధించారు. ఆమె మొత్తం 487.5 మార్కులు పొందారు. ఇప్పటికే గ్రూప్-2 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 215వ ర్యాంకు,అలాగే గ్రూప్-4 పరీక్షలో రాష్ట్రస్థాయిలో 143వ ర్యాంకు (వికారాబాద్ జిల్లాలో 1వ ర్యాంకు) సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. కె. వర్షిత 2024 అక్టోబర్‌లో మండల వ్యవసాయ అధికారిగా నియామకం పొందారు. ఈ పదవికి రాష్ట్ర స్థాయిలో 10వ ర్యాంకు సాధించి ఎంపికయ్యారు. తన విజయంపై స్పందించిన వర్షిత, గత 2.5 సంవత్సరాలుగా నిరంతరం కష్టపడి, తల్లిదండ్రులు, సోదరి మద్దతుతో ఈ ఫలితాలను సాధించగలిగానని తెలిపారు. ఆమెకు కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరులు అభినందనలు తెలిపారు.



# రామలింగేశ్వర స్వామి అలంకరణకు 1.50 లక్షలు విరాళం



రామలింగేశ్వర స్వామికి అలంకరణ కొరకు విరాళం.

బాలాపూర్ మేజర్ న్యూస్ (మార్చి 30): బాలాపూర్ గ్రామ వాస్తవ్యులు సింగిరెడ్డి కుమారులు రామలింగేశ్వర స్వామి అలంకరణ కొరకు విరాళం అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి అలంకరణ కొరకు లక్ష యాభై వేలు విలువైన వెండి నాగభరణం బాలాపూర్ గ్రామ వాస్తవ్యులు సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమారులు శివకాంత్ రెడ్డి దంపతులు, ఓంకాశి రెడ్డి దంపతులు తెలుగు సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని, తెలంగాణ ప్రదేశ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, సభ్యులకు మేయర్ చేతుల మీదుగా ఆలయ కమిటీ వారికి భూకరించారు. ఆలయ కమిటీ సభ్యులందరు కలిసి విచ్చేసిన అతిధులకు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఇక్క శ్రీనివాస్, పగడాల ఉమేష్, నరహరి గౌడు, ఇక్కే శ్రీశైలం, ఆలయ కమిటీ సభ్యులు కాలనివాసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నరసింహ స్వామి వారికి పచ్చడి కుండ సమర్పణ....

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 30):శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ్మ స్వామి వారికి పచ్చడి కుండను ఆలయ ఫౌండర్ మరియు చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ గౌడ్, ధర్మకర్త శ్రీ హరి భక్తిశ్రద్ధలతో సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలను పొందా



రు. ఉగాది పచ్చడికి ప్రత్యేక ప్రాధాన్యత ఉన్నందున, దీనిని స్వామివారికి సమర్పించడం సాంప్రదాయపరంగా శుభసూచకమని పండితులు తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, భక్తులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీలో అల్ప సెలూన్ ఘనంగా ప్రారంభం...



కీసర, మేజర్ న్యూస్(మార్చి,30):నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం నుండి కుషాయిగూడ వెళ్లే రోడ్డులో అల్ప సెలూన్ షాప్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి,మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ లు పాల్గొని ప్రారంభించారు.ఈ సంధర్బంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ...., స్థానిక వ్యాపారాల అభివృద్ధితో ప్రజలకు కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అల్ప సెలూన్ మున్ముందు ఉత్తమ సేవలు అందించి, ప్రజల నమ్మకాన్ని పొందాలని ఆకాంక్షిస్తున్నాం, అని అన్నారు.ఈ కార్యక్రమంలో అల్ప సెలూన్ ప్రొప్రియేటర్ అల్పన గౌతమ్, గోపీచంద్ ,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, అన్నము రాజు శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సాయినాథ్ గౌడ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటున్నదెవరు..?

- నిధులు మంజూరైనా షాదీఖానా పనులు ఎందుకు చేపట్టడం లేదు
- అంబేడ్కర్ చౌరస్తా విస్తరణ వెనకడుగులో ఆంతర్యాం ఏంటో...
- ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్



కొడంగల్, మార్చి 30 (మేజర్ న్యూస్): కొడంగల్ మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు మంజూర్ చేశామని చెబుతున్నా.. పనుల్లో జాప్యం ఎందుకు జరుగుతుందో, అడ్డుకుంటున్నదెవరోనని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్‌లో ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న షాదీఖానా నూతన నిర్మాణం కోసం ఎంఐఎం ఆధ్వర్యంలో పోరాటం చేయడంతో ప్రభుత్వం ఇటీవలే నిధులు మంజూర్ చేసినట్లు ప్రొసిడింగ్ విడుదల చేయడం జరిగిందన్నారు. అయితే పనులు మాత్రం ఎందుకు చేపట్టడం లేదన్నారు. అదే విధంగా అంబేడ్కర్ చౌరస్తా ఇరుకుగా ఉండటంతో ప్రతీ నిత్యం వాహనదారులు నరకయాతన పడుతుండటంతో విస్తరణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో అభివృద్ధి జరుగుతుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగులుతుం దన్నారు. చౌరస్తా విస్తరణ కోసం అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించి పనులను ప్రారంభించినా... నూతన అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు కోసం దిమ్మె నిర్మాణంతో పాటు రోడ్డు పక్కన ఉన్న పాత ఫుట్‌పాత్‌ల పనులను మాత్రమే చేపడుతుండటంతో చౌరస్తా విస్తరణ జరగదని తెలుస్తుందన్నారు. విస్తరణలో వెనకడుగు వేయడంతో ఎవరు అడ్డుకుంటున్నారో, ఎందుకు అడ్డుకుంటున్నారో ప్రజలకు తెలియజేయాలన్నారు. సీఎం సొంత నియోజకవర్గ కేంద్రం కొడంగల్ కావడంతో అభివృద్ధి జరుగుతుందని భావించిన ప్రజలు నిరాశకు గురవుతున్నారన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రభుత్వం వెనకడుగు వేయకుండా కొడంగల్ మున్సిపల్ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు.

# అన్నోజిగూడలో ఘనంగా ఉగాది వేడుకలు

- బొడ్రాయి అభిషేకం
- అయ్యప్ప స్వామి, గాయత్రీ దేవి ఆలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్స పంచాంగ శ్రావణం
- ముఖ్యఅతిధిగా పాల్గొన్న పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



అయ్యప్ప స్వామి ఆలయంలో పంచాంగ శ్రావణం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, గ్రామ పెద్దలు.



బొడ్రాయి అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, గ్రామ పెద్దలు.



గాయత్రీ దేవి ఆలయంలో పంచాంగ శ్రావణం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 30) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు, బొడ్రాయి అభిషేకం కార్యక్రమాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయంలో యుగేంధర్ పంతులు, గాయత్రీ ఆలయంలో కార్తీక్ పంతులు పంచాంగం చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో గాయత్రీ పీఠం ఋషి తత్వనందమహర్షి, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, గాంధరీ లక్ష్మీనారాయణ, కాసుల దానయ్య, పోలగోని వెంకట స్వామి, కొంతం శంకర్ రెడ్డి, బోయపల్లి సత్తిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ నాయక్, కె.ఎం.రెడ్డి, రాధారం యాదగిరి, ధర్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, బాలగోని శంకర్ గౌడ్, చిన్న శంకర్ గౌడ్, ఎట్టల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బిక్కు నాయక్, రమేష్, చౌదరిపల్లి నర్సింహా, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, బాత్కుల శ్రీకాంత్, గాంధారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఘనంగా జరుపుకున్న
# ఉగాది పండగ వేడుకలు

- భక్తులతో కిక్కిరిసిన వివిధ దేవాలయాలు



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 30)ః తాండూరు పట్టణంలో ఆదివారం నాడు ఉగాది పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ దేవాలయాల దగ్గర భక్తులతో కిక్కిరిసి పోయిన దృశ్యాలు కనిపించాయి. సాయంత్రం పూట వివిధ దేవాలయాల దగ్గర పంచాంగ కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ సమీపంలోని దస్తగిరి పెట్ లో వెలసిన శ్రీదేవి భూదేవి శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా పంచాంగ కార్యక్రమం నిర్వహించారు. అలాగే పట్టణంలోని బద్రేశ్వర దేవాలయం, తదితర ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల దగ్గర భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎక్కడ చూసినా ఆలయాలు భక్తులతో కిటకిటలాడి పోయాయి. భద్రేశ్వర దేవాలయం దగ్గర బద్రేశ్వరుని రథచక్రాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు:కరణం పురుషోత్తం రావు, డాక్టర్ సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డల ఇండ్లకు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

- చౌడాపూర్ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 30)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఉగాది పండుగను పురస్కరించుకొని ఆదివారం మక్త వెంకటాపూర్ గ్రామంలో లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద చౌడాపూర్ మండలంలోని మక్త వెంకటాపూర్ గ్రామమును పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎంపిక చేసి 156 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వరుసగా అమలు చేస్తుందని ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలను నమ్మొద్దని అన్నారు. ఇంకా ఎవరు అయినా అర్హత ఉండి ఇల్లు రాకుంటే రెండవ విడతలో తప్పకుండా వారికి కూడా ఇవ్వడం జరుగుతుంది కావున రానివారు బాధపడకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి మహేష్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూనా కాంట్రాక్టర్ హనుమంతు రాథోడ్, జె.వెంకట్, మాజీ సీనియర్ నాయకులు నూరియా నాయక్, రంజా, హరియా, గుండె నాయక్, రామారావు, లాలు, రాథోడ్, సంతోష్, అభిరామ్, మాసయ్య గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమ్మడి శామీర్‌పేటలో ఉగాది వేడుకలు



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న గ్రామస్తులు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 30)ః ఉగాది పర్వదినాన్ని ఉమ్మడి శామీర్‌పేట మండల వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు పంచాంగ శ్రవణం నిర్వహించగా, భక్తులు శ్రద్ధగా వినుతూ తమ రాశిఫలాలను తెలుసుకున్నారు. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర శర్మ పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం గ్రామ పెద్దల సమక్షంలో శ్రీ రాముల గుట్ట బ్రహ్మోత్సవాల గోడపత్రిక, ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, మాజీ సర్పంచ్ సింగం అంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటికల గోపి, గ్రామస్తులు వీరేశం గుప్తా, క్యాతం మధుకృష్ణ, కీసరి నరసింహులు, చిత్తయ్య గౌడ్, లక్ష్మణ్, షావుకారి, తోట పరమేష్, రామరాజు తదితరులు పాల్గొన్నారు. భక్తుల ఉత్సాహం, సంప్రదాయ పరిరక్షణకు ఉగాది వేడుకలు మరింత వెలుగు కలిగించాయని గ్రామ పెద్దలు తెలిపారు.

## యువత వ్యాపార రంగాలలో అద్భుతంగా రాణించాలి

- యువత అనుకుంటే అన్ని సాధ్యమే
- ఆర్‌బిఓఎల్ అధినేత శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 30)ః యువత అన్నీ వ్యాపార రంగాలలో ముందుకు వచ్చి అద్భుతం గా రాణించాలి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఆర్ బిఓఎల్ ప్యాక్టరీ అధినేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు తాండూరు టౌన్‌లో ని బస్ స్టేషన్ సమీపంలో నూతన మొబైల్ షాప్ ను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. యువకులు వ్యాపార రంగాలలో కి వచ్చి ఆర్థికంగా ఎదుగాలి అని అన్నారు. ఆర్థికంగా ఎదిగి ఇతరులకు ఆదర్శనంగా ఉండాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన షాప్ యజమానులు, తదితరులు ఉన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి ఫ్యాన్స్ విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు ఫ్యాన్లు అందజేస్తున్న దాతలు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 30)ః ఉగాది పండుగ సందర్భంగా మూడు చింతలపల్లి మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి కాంగ్రెస్ నాయకుడు జెర్రిపోతుల నరసింహులు, సీనియర్ పాత్రికేయుడు క్యాతం రవి కలిసి రెండు సీలింగ్ ఫ్యాన్‌లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్, భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఫ్యాన్‌లను విరాళంగా అందజేసిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మండల అధ్యక్షుడు వర్ణోజి బాలకృష్ణ చారి, ఆలయ చైర్మన్ ఆంజనేయులు చారి, సీనియర్ నాయకులు మామిండ్ల మల్లేష్ యాదవ్, వంగ భూపాల్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు మహంకాళి మహేష్, మహంకాళి బిక్షపతి, నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. కీ.శే.కొత్తూరు లక్ష్మి దేవి జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి శ్రీ లక్ష్మీ స్పోర్ట్స్ %ఊ% మెన్స్ వేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, రామిరెడ్డి, చిన్న రాజు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పచ్చడి పంపిణీ చేసిన

### ఆకలి బువ్వ సేవా సమితి, వ్యవస్థాపకులు వడ్డెమాన్ రాజేంద్ర




**చిన్న చింత కుంట మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న వడ్డేమాన్ గ్రామం లో ఆకలి బువ్వ సేవాసమితి వ్యవస్థాపకులు వడ్డేమాన్ రాజేంద్ర ఆధ్వర్యంలో గ్రామస్థులకు ఉగాది పచ్చడి పంపిణి చేశారు..మిత్రుల ఆత్మీయ ప్రేమానురాగాలు అభిమానం వెనంటే ఉండలని అయన కోరారు.. అనంతరం గ్రామస్థులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు..ఉగాది పచ్చడి పంపిణి చేసినందుకు గ్రామస్తులు ఆకలి బువ్వ సేవాసమితి వ్యవస్థాపకులు వడ్డేమాన్ రాజేంద్ర ను అభినందించారు.. ఈ కార్యక్రమం లో గ్రామస్థులు బోరింగ్ శ్రీను, దేవదానం, జనార్దన్, దేవేందర్,రాజీవుగాంధీ లు పాల్గొన్నారు.

## వేడుకగా తెలుగు సంవత్సరాది ఉగాది

**లింగాల, మేజర్ న్యూస్:** శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ రీతిలో ఘనంగా ఆదివారం జరుపుకున్నారు. మండల కేంద్రమైన లింగాలలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంను అందంగా అలంకరించారు. భక్తులు ఆయా దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. రామాలయంలో అర్చకులు రామాచార్యులు భక్తులకు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కూడా తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## ప్రారంభమైన పిపిఎల్ సీజన్-5



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోమాల గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పోమాల ప్రీమియర్ లీగ్ సీజన్-5 ఆదివారం మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలవల్ల యువతలో స్నేహభావం,ఐక్యత,శారీరక, మానసిక,సామాజిక,వ్యక్తిగత,నాయకత్వ లక్షణాల అభివృద్ధికి వంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని,జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డిల సహకారంతో పోమాల గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,వివిధ పార్టీల నాయకులు, క్రీడాకారులు, క్రీడాఅభిమానులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి నిధులతో హమాలీ సంఘం సభ్యులు కోసం నిర్మించిన విశ్రాంతి షెడ్ ను ఆదివారం నాడు ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం మీ అందరికి శుభాలను, ఆనందాన్ని , ఆరోగ్యాన్ని అందించాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా అందరు కలిసి మెలిసి ఉండాలని ఆయన చెప్పారు. అంతకుముందు హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్, నాయకులు మైత్రి యాదయ్య, నాగరాజు, ముకుందం రమేష్, చంద్రమౌళి, డీలర్ రఘు, తెలుగు గూడెం ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, సిఐ అప్పయ్య మరియు హమాలీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకోసం యువత ఉచిత శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి





**గోపాలపేట మేజర్ న్యూస్ :** భవిష్యత్తు లో యువత సుస్థిర స్థానం పొందాలంటే ఉచిత శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు మండల కేంద్రంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ గ్రామీణ యువతకు కంప్యూటర్ టైలరింగ్ ఎంబ్రాయిడరీ మొబైల్ రిపేరింగ్ టూ వీలర్ రిపేరింగ్ లాంటి కోర్సులలో శిక్షణ ఇవ్వడానికి ఏర్పాటుచేసిన శిక్షణ కేంద్రం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఉచిత శిక్షణ తరగతులను రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ ఎన్ కిషోర్ రిబ్బన్ కటింగ్ చేసి ఉచిత తరగతి గదులను ప్రారంభించారు గతంలో ప్రైవేటు భవనంలో ఏర్పాటు చేసేవారని ప్రస్తుతం పర్మనెంట్ భవనం నిర్మించి అందులోకి మార్చారు ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు స్వామి రామానంద తీర్థ పేరిట 1995లో ఏర్పాటు అయిందని అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు దీన్ని ప్రారంభించినట్లు తెలిపారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఈ సంస్థ అప్పట్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నడిచేదని తర్వాత కొంతకాలానికి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నీ గ్రామీణ అభివృద్ధి విభాగానికి మార్చారని రాష్ట్ర విభజన అనంతరం ఈ సంస్థ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం లోని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ నిర్వహిస్తుందని వివరించారు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలో స్వామి రామానంద తీర్థ సంస్థకు 18 నెలలు డైరెక్టర్గా పని చేశానని డైరెక్టర్ జీతభత్యాలను కోటి రూపాయలతో హైదరాబాదులో రామనంద తీర్థ సంస్థకు భవనం నిర్మించిన అని అది నేడు హాస్టల్ గా వాడుకుంటున్నారని తెలిపారు నేటి యువత మత్తు పదార్థాలకు వ్యసనాలకు అలవాటు పడకుండా రేపటి భవిష్యత్తు కోసం ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఉపాధి లేని స్థితి నుంచి సొంతంగా తమ కాళ్ళ మీద తామే ఆర్థికంగా నిలబడడానికి ఈ సంస్థ పని చేస్తుందని తెలిపారు ఈ కాలంలో ప్రతి ఒక్కరికి మొబైల్ నిత్యవసర వస్తువు అయింది కావున దాని రిపేరింగ్ మంచి డిమాండ్ ఉందని యువత దృష్టి పెట్టి నేర్చుకోవాలని తెలిపారు మండల అభివృద్ధి కోసమే మార్కెట్ యార్డ్ మండల కేంద్రంలో నిర్మించాలని కోరడమే తప్ప అభివృద్ధి అడ్డుకోలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు మండల అభివృద్ధికి ముందు ముందు మంచి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేస్తారని వివరించారు రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎన్ కిషోర్ మాట్లాడుతూ కష్టపడి పని చేసుకునే వారికి మేము ఇచ్చే మూడు నెలల కోర్సులు ఆర్థికంగా ఎదడానికి ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి కమ్మర్ మియా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య సింగల్ విండో అధ్యక్షుడు రఘు యాదవ్ నాగర్ కర్నూల్ ఎంపీ ప్రతినిధి డాక్టర్ వెంకట్ జనరల్ సెక్రెటరీ జిల్లెల్ల ప్రవీణ్ రెడ్డి వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ జర్న సెక్రటరీ లాయర్ బాబా గోపాలపేట టౌన్ అధ్యక్షుడు శివన్న నాయకులకు శ్రీనివాస్ రెడ్డి కొంకిరమేష్ కోదండం జానకి రాముడు వెంకన్న గట్టు రాగి వేణు పాండురంగారావు మెట్టుపల్లి రాములు హర్ష ద్ తదితరులున్నారు.

## ఆర్మీకి ఎంపికైన అభ్యర్థులను

### అభినందించిన ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆర్మీ అకాడమీలో శిక్షణ పొందిన ఐదు మంది యువకులు ఉగాది పర్వదినం రోజున ఆర్మీకి ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాదులోని ఉప్పల వెంకటేష్ నివాసంలో ఎంపికైన పత్రాలతో యువకులు ఉప్పల వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా ఆయన యువకులను అభినందించి పూల మాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. యువత చెడు మార్గంలో నడవకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు, చిన్ననాటి నుండే ఒక లక్ష్యం ఎంచుకొని ఆ దిశగా కృషి చేసినప్పుడే అనుకున్నది సాధించుకుంటామన్నారు, ఈ కార్యక్రమంలో నియోజవర్గ నాయకులు తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757